క్లుప్తంగా

వైభవంగా శ్రీలక్ష్మీసుదర్శన హోమం



అమరావతి: మల్లాది ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం శ్రీలక్ష్మీసుదర్శన హోమాన్ని శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదాంతం గౌతమాచార్యులు బృందం వేకువజామున స్వామి వారికి సుప్రభాతసేవ, పంచామృత స్నపన, విశేష అలంకారం నిర్వహించారు. అనంతరం భూ సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను యాగశాలలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉంచి హోమాన్ని ప్రారంభించారు. ఆలయ అర్చకుడు పర్చూరు వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ శ్రీలక్ష్మీసుదర్శనహోమం లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త భవిరిశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



అమరావతి: మండల పరిధిలోని మల్లాది జెడ్పీ హైస్కూల్‌లో పనిచేసి పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, మల్లాది మాజీ సర్పంచి భవిరిశెట్టి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు బదిలీ, పదోన్నతిపై పాఠశాల నుంచి వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంపా వాసు, భవిరిశెట్టి సాంబశివరావు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



పెదకూరపాడు: వెన్ను సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకున్న అమరావతికి కందసాని కృష్ణవేణి కుటుంబానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం గుంటూరులోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.42వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉంటుందన్నారు.

రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

నకరికల్లు: సాగునీటిని, రాయితీ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు శనివారం సూచించారు. సాగునీటిని అవసరం మేరకు పొదుపుగా వాడుకోవడం ఎక్కువ పంటలకు సాగునీరు వినియోగించుకోవచ్చన్నారు.

పారిపోయిన విద్యార్థులు సురక్షితం

సత్తెనపల్లి(ముప్పాళ్ల): మండల పరిధిలోని రామకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు మందలించారని పాఠశాల నుంచి పారిపోయిన విద్యార్థులు సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఓ జాన్సన్ శనివారం తెలిపారు. తొమ్మిదో తరగతికి చెందిన నలుగురు విద్యార్థులు పాఠశాలలో నడవడిక సరిగ్గా లేదని ఉపాధ్యాయులు మందలించటంతో గోడ దూకి వెళ్లిపోయారు. విషయం గ్రహించి రూరల్ పోలీసులకు సమాచారం అందించటంతో పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. రైల్వేస్టేషన్‌లో గుంటూరు వెళ్లేందుకు ఉన్నారని గుర్తించిన స్థానికులు పాఠశాల ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించారు. వెంటనే ప్రిన్సిపాల్ రూరల్ ఎస్ఐకు సమాచారం అందించడంతో నలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకొని, భోజనం చేయించి వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి వారికి అప్పగించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థుల ఆచూకి లభ్యం కావటం, క్షేమంగా ఉండటంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎడ్యుకేషన్ సర్వేపై వలంటీర్లకు అవగాహన

క్రోసూరు: మండలంలోని 15 సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు 5–18 వయస్సు లోపు వారి చదువులపై సర్వే నిర్వహించాలని ఎంఈఓ–2 ఎం.గణేష్ కోరారు. క్రోసూరు ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గణేష్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. మండలంలోని 15 సచివాలయాల పరిధిలోని ప్రతి కుటుంబంలోని 5–18 లోపు వారి బాలబాలికల వివరాలు తీసుకోవాలన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

మంత్రి అంబటి రాంబాబు



పట్టణంలోని 8వార్డు సచివాలయం పరిధిలో అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి(ముప్పాళ్ల): ప్రభుత్వ యంత్రాంగం నేరుగా మీ ఇంటి ముందుకే వచ్చి, మీ సమస్యలను అడిగి తెలుసుకొని వారి పరిష్కారానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 8వ వార్డు సచివాలయం పరిధిలో 25, 26 వార్డులలో నిర్వహించిన సభలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాల కోసం రోజుల తరబడి కార్యాలయల చుట్టూ తిరిగే పరిస్థితి నుంచి నేరుగా మీ చెంతకే ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న సరికొత్త ఆలోచన ఇది అన్నారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమస్తం ప్రజాసేవకి అంకితమవుతూ ప్రజల వద్దకే నిజమైన పరిపాలనను సాక్షాత్కారం చేస్తున్న ఈ సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 8వ వార్డు సచివాలయం పరిధిలో 979 గృహాలకు గాను 729 సర్వే నిర్వహించగా, 646 దరఖాస్తులకు గాను 637 అర్జీలకు, పరిష్కారాలు, ధ్రువీకరణపత్రాలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, పార్టీ పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, పక్కాల సూరిబాబు, శిరిగిరి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, తహసీల్దార్ ఎస్.సురేష్‌నాయక్ పాల్గొన్నారు.



లింగాపురంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

లింగాపురంలో..

అమరావతి: మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంకు ఎంపీడీఓ మాధురి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏడుకొండలు, అమరయ్యల చేతుల మీదుగా లబ్ధిదారులకు 328 ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటి వెలుగు కింద కంటి పరీక్షలు

జిల్లా వైద్యాధికారిణి శోభారాణి



జానపాడులో వైఎస్సార్ కంటి వెలుగు క్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారిణి శోభారాణి

పిడుగురాళ్ల: అర్హులైన వారందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా వైద్యాధికారిణి శోభారాణి అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా ఎంతో మందికి కంటి చూపు కల్పించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కంటి వెలుగు పరీక్షలను త్వరితగతిన పూర్తి చేయాలని అసిస్టెంట్ సాంబశివరావును ఆదేశించార. వైఎస్సార్‌హెల్త్ క్లినిక్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను పరీక్షించి ఏఎస్ఎంలకు, ఆశ వర్కర్లుకు సూచనలు ఇచ్చారు. యాప్‌లలో వచ్చే అప్‌డేట్స్ ఎప్పటికప్పుడు తెలుసుకుని పనిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆమె వైద్యసిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్లు కె. ప్రభావతి, రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ పి. జయబాబు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం



మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



వార్డులోని సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొస్తున్న కౌన్సిలర్ సైదావలి

- వార్డులోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతి
- మున్సిపల్ చైర్మన్‌కు మెమోరాండం అందజేసిన కౌన్సిల్ సభ్యులు

పిడుగురాళ్ల: పట్టణంలోని అన్ని వార్డుల్లోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు విన్నవించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షతన మున్సిపల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ అజెండాలోని అంశాలను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ షేక్ సైదావలి తన వార్డులో సిమెంట్ రోడ్లు నిర్మించారు, కానీ స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలపకుండానే అధికారులు వారి ఇష్టం వచ్చిన చోట వేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు స్పందిస్తూ అధికారులు ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా వార్డు ప్రజా ప్రతినిధి అయిన మున్సిపల్ కౌన్సిలర్‌కు కచ్చితంగా సమాచారం అందించాలని సూచించారు. కౌన్సిలర్ కొక్కెర శ్రీను మాట్లాడుతూ రోడ్లు విస్తరణలో భాగంగా 2, 3, 4 వార్డులకు నీరు సప్లై అయ్యే పైపులు పాడు అయ్యాయని, ఈ పైపులైన్‌ను త్వరగా పూర్తి చేస్తే మూడు వార్డులకు నీరు అందుతుందని సభ దృష్టి తీసుకొని వచ్చారు. మున్సిపల్‌ఏఈ రఘువేంద్రను ప్రశ్నించటంతో సోమవారం పైపులైన్ పనులు చేపట్టి మంచినీటిని అందజేస్తామని తెలిపారు. అలాగే కౌన్సిలర్ మాదాల కిరణ్ మాట్లాడుతూ హైస్కూల్ పక్క బజారు నుంచి మొండి గేటు వరకు పైపులైన్ పనులు అయిపోయ్యాయని ఈ రోడ్డుకు వెంటనే సీసీ రోడ్డు వేయాలని తెలిపారు. 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను అజెండాలో అమలు చేసి నిధులు మంజూరు చేయాలని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. కౌన్సిలర్ కత్తెరవు వాసుదేవరెడ్డి పట్టణంలో ఉన్న పలు సేవా ఆశ్రమాలకు పన్ను రాయితీ కల్పించాలని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. వార్డులోని సమస్యలను లేవనెత్తారు. అదే విధంగా పలువురు కౌన్సిలర్లు వార్డులలోని సమస్యలను సభదృష్టికి తీసుకొని వచ్చారు. కౌన్సిలర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ కోసం ఎన్‌క్రోచ్‌మెంట్‌లు ఎందుకు తొలగించలేదని సభ దృష్టికి తీసుకుని రావడంతో చైర్మన్ మాట్లాడుతూ అవి రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా ఎన్‌క్రోచ్‌మెంట్‌ను తొలగించడంపై కోర్టును ఆశ్రయించారు, తాము కూడా కోర్టును సంప్రదించడం జరిగిందని, త్వరలోనే కోర్టు ఉత్తర్వులు రాగానే ఎన్‌క్రోచ్‌మెంట్ నిర్వహించి రోడ్డు విస్తరణ పనులు చేపడతామని తెలిపారు. అనంతరం 33 వార్డుల్లోని కౌన్సిలర్లు తమ వార్డులో జరగాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని మెమోరాండాన్ని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావుకు అందజేశారు. ఈసందర్భంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులను కల్పించడంతో పాటు అభివృద్ధి పనులను కూడా ఎప్పటికప్పుడు చేపడుతూనే ఉన్నాం, మిగిలిన వార్డులలోని మిగిలిన అన్ని పనులను త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఈసందర్భంగా సూచించారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో సాగులో అధిక దిగుబడులు

యడ్లపాడు: సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే సాగు లో అధిక దిగుబడులు సాధించడం సాధ్యమవుతుందని జిల్లా ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్ డీడీఏ శివకుమారి తెలిపారు. యడ్లపాడు రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. రికార్డుల్ని పరిశీలించి, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ –పంట నమోదును సమర్థంగా అమలు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఆర్‌బీకేల్లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు.

నూతన వంగడాలు సాగు చేసుకోవచ్చు

వరిలో నూతన వంగడమైన ధీరజ్ రకాన్ని సాగు చేసుకోవచ్చని డీడీఏ శివకుమారి సిఫార్సు చేశారు. ఆర్‌బీకే పరిశీలన అనంతరం ఆమె పచ్చిరొట్ట సాగు చేసిన పంట పొలాల్ని క్షేత్రస్థాయిలో సందర్శించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రాయితీపై పంపిణీ చేసిన పచ్చిరొట్ట, కంది పంట పొలాల్ని సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడారు. భూమి లోపలి పొరల్లో మొక్కల వేర్లకు అవసరమైన తేమ నిల్వ ఉండటానికి ఎకరాకు 5కేజీల వామ్ మందును పశువుల ఎరువు లేదా వర్మీకంపోస్టులో కలిపి చల్లుకోవాలన్నారు. ఇకపై రైతులు జీవన ఎరువుల కోసం బయోలాజికల్ ల్యాబ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా అవి ఇళ్లకు వచ్చేలా పార్సిల్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ, నాదెండ్ల ఏవో హరిప్రసాద్, వీఏఏలు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

రైతులకు మెలకువలు తెలియజేయాలి

నాదెండ్ల: ఖరీఫ్ ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయశాఖ సహాయకులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై రైతులకు ఎప్పటికప్పుడు మెలకువలు తెలియపరచాలని పల్నాడు జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎం. శివకుమారి చెప్పారు. నాదెండ్ల మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల సహాయకులతో ఖరీఫ్ సమాయత్తంపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి, మిర్చితో పాటు కంది, అపరాలు, ఇతర పంటల ఈ–క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలని చెప్పారు. అధిక ఎరువులు, రసాయనిక పురుగు మందుల వాడకంపై అవగాహన కల్పించారు. నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ మాట్లాడుతూ కౌలు రైతులందరికీ రుణ అర్హత కార్డులు వచ్చే విధంగా చూడాలని చెప్పారు. పీఎం కిసాన్ లబ్ధిదారులందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ జరిగేలా చూడాలని ఆదేశించారు. రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ అధిక దిగుబడులు సాధించేలా తోడ్పాటునివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయాధికారి ఎ. హరిప్రసాద్ పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతుల్లో గొర్రెల పెంపకం చేయాలి

సత్తెనపల్లి(ముప్పాళ్ల): శాస్త్రీయ పద్ధతుల్లో గొర్రెల పెంపకం ప్రోత్సహించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి కాంతారావు చెప్పారు. సత్తెనపల్లిలోని ఏరియా వైద్యశాలలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం- యాజమాన్య పద్ధతులపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నరసరావుపేట డివిజన్ ఉపసంచాలకులు నరసింహులు పాల్గొన్నారు.

విద్యార్థుల డ్రాపౌట్స్‌పై ఇంటింటి సర్వే

రాజుపాలెం: డ్రాప్‌అవుట్స్‌పై ఇంటింటి సర్వే ప్రారంభించాలని ఎంఈఓ మల్లికార్జునశర్మ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు విద్యార్థుల డ్రాప్ అవుట్స్‌పై అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటింటా సర్వే నిర్వహించే సమస్యలో కాపు నేస్తం, లా నేస్తంకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంయుక్తంగా సర్వే చేయాలని తెలిపారు. పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు తప్పనిసరిగా కాలేజీలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రాపౌట్స్ లేకుండా విద్యార్థులందరు పాఠశాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ముక్కంటి పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణానికి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, శ్రీ కన్యాక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ చలువాది బ్రహ్మయ్య రూ.2లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కార్యాలయంలో ఈఓ టి.సుధాకరరెడ్డిని కలసి చెక్‌ను ఆయన అందించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.5లక్షలు ప్రకటించామని, మొదటి విడతగా రూ.2లక్షలు అందజేసినట్టు తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న ఆలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని ఈఓ సుధాకరరెడ్డి కోరారు. ఆదాయ పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

నరసరావుపేట రూరల్: మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. శాఖల వారీగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని అధికారులు వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాసిన్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌లో భాగంగా 32 పనుల్ని రూ.24కోట్లతో చేపట్టనున్నట్టు తెలిపారు. టెండర్లు దశ పూర్తయిందని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఉప్పలపాడు, కేఎం అగ్రహారం గ్రామాల్లో బోర్లు పనిచేయడం లేదని ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి అవసరాల నిమిత్తం కాలువలకు నీటిని విడుదల చేస్తారని ఎన్ఎస్‌పీ అధికారులు సమాచారం ఇచ్చారని, గ్రామాల్లోని చెరువుల్ని నింపే విధంగా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా గత మూడేళ్లలో మండలంలోని 1747 డ్వాక్రా గ్రూపులకు రూ.35కోట్లు చెల్లించినట్టు ఏపీఓ భరత్‌కుమార్ తెలిపారు. కంది విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం 100శాతం సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు తెలిపారు. వారంలో ఈ–పంట నమోదు ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. రైతులంతా తప్పనిసరిగా పంట నమోదు చేసుకునేలా ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన 21 గ్రామాల్లో రూ.3.6కోట్లతో అభివృద్ధి పను లు చేపట్టినట్టు పంచాయతీరాజ్ శాఖ డీఈ హర నాథ్ తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నిధుల నుంచి రూ.1.10కోట్లతో మండలంలోని పనులు చేపట్టినట్టు ఆయన వివరించారు. సమా వేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యులు కూడా తక్కువ మంది హాజరవ్వడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐదుగురు సభ్యుల కోరం లేక సమావేశాన్ని ఆలస్యంగా ప్రారంభించడం గమనార్హం.

చట్టాలపై అవగాహన అవసరం

నరసరావుపేట టౌన్: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి టి. ప్రవల్లిక సూచించారు. శనివారం సబ్‌జైల్‌ను సందర్శించిన ఆమె ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్తోమత లేనివారు సంప్రదించాలని ఆమె తెలిపారు. అనంతరం ఖైదీలకు అందించే ఆహార పదార్థాలు, ఫిర్యాదుల పెట్టెను తనిఖీ చేశారు. ఆమె వెంట జైల్ సూపరింటెండెంట్ రవికుమార్ యాదవ్, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు..

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- దొడ్లేరులో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ ఫలాల గురించి అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

దొడ్లేరు(క్రోసూరు): ప్రజల సమస్యలు తీర్చి సంక్షేమ ఫలాన్ని అందజేసేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శనివారం మండలంలోని దొడ్లేరు గ్రామంలోని సచివాలయం–1 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అక్కడి అధికారులకు సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో నాలుగేళ్ల పాలనలో 95 శాతం అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తు జగనన్న ఇంటికి పెద్ద కొడుకులా మారాడన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. గతంలో తెలుగుదేశంపార్టీ హయాంలో జన్మభూమి కమిటీలు లంచమిస్తేనే సాయం అందేదన్నారు. అటువంటి పరిస్థితి ఇపుడు లేదన్న విషయం లబ్ధిదారులందరికీ తెలుసునన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పల్లప్రోలు వెంకటేశ్వర్‌రెడ్డి, సయ్యద్ అబ్దుల్‌రహీం, ఆవుల అంకిరెడ్డి, గ్రామ సర్పంచి ముక్కు అంజలి, ఖాజా పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలపై సర్వే



మాట్లాడుతున్న తహసీల్దార్ నగేష్

నకరికల్లు: ఎన్నికల సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని తహసీల్దార్ కె.నగేష్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎస్ఎస్ఆర్–2024లో భాగంగా ఎన్నికల కమిషన్ జారీచేయబడిన షెడ్యూల్‌ను అనుసరించి సర్వేపై శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పూర్తి స్థాయి సవరణ చేసేందుకు ఇంటింటి సర్వే చేయాల్సి ఉందని చెప్పారు. బూత్‌స్థాయి అధికారులు సర్వే చేపడతారని తెలిపారు. గ్రామాల్లో సర్వే చేపట్టే సమయంలో అధికారులకు అన్ని పార్టీల వారు సహకరించాలని కోరారు. అలాగే సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఓటరు జాబితాలో సవరణలను తప్పులు లేకుండా సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఇన్‌చార్జి ఆర్ఐ యువరాజ్ పాల్గొన్నారు.

డొంకపోరంబోకు ఆక్రమణదారుల ధర్నా



న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టిన ఆక్రమణదారులు

అచ్చంపేట: ఇరవై ఏళ్లుగా నివాసముంటున్న తమ స్థలాలను ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులు చేసే ప్రయత్నం వెంటనే విరమించుకోవాలని కోరుతూ డొంకపోరంబోకు ఆక్రమణదారులు స్థానిక ఆంజనేయస్వామి విగ్రహ సెంటర్లో శనివారం ధర్నా చేపట్టారు. ఈ స్థలం దారి విషయంలో రైతులు కోర్టుకు వెళ్లడంతో అధికారులు పరిశీలించారు. స్పందించిన వైఎస్సార్ సీపీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, వైస్ ఎంపీపీ గంగసాని నరసింహారెడ్డి, సర్పంచి కంభాల వీరబాబు జోక్యంచేసుకుని ఇది పేదల ప్రభుత్వమని, ఎవర్వికి అన్యాయం జరగదని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నచ్చిచెప్పి ధర్నాను విరమింపచేశారు. తహసీల్దారు సీహెచ్ పద్మాదేవి మాట్లాడుతూ అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పారు.

సబ్సిడీ పై బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులైన బియ్యం, కందిపప్పును రైస్, డాల్ మిల్లర్లతో మాట్లాడి పేద ప్రజలకు సబ్సిడీ పై అందజేయడానికి నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన దుర్గిలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర సరుకులు పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న సదుద్దేశంతో పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలందించడంతో మిల్లర్ల యజమానులతో మాట్లాడి పేదలకు తగ్గింపు పై అందించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. స్థానిక రెవెన్యూ శాఖాధికారులు, మిల్లర్లు సంయుక్తంగా పేదలకు తోడ్పాటునందించాలని ప్రభుత్వ విప్ పీఆర్కే కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ ఏసూరి సాయిశంకర్, డాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కపలవాయి వెంకటప్పయ్య, తహసీల్దార్ ఎం రమేష్ కుమార్, సర్పంచ్ రాయపాటి మాణిక్యం, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మాచర్ల: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పేద ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లోని నియోజక వర్గాల్లో పౌర సరఫరాల శాఖ డాల్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కందిపప్పు, బియ్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కోదండ రామాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంది పప్పు, బియ్యం తక్కువ ధరకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చొరవతో డాల్, రైస్ మిల్లర్ల అసోసియేషన్‌ను సన్న కందిపప్పు కేజీ రూ. 135 చొప్పున రెండు కేజిలు, రూ. 49 చొప్పున 25కే జిల బియ్యం అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కానీ, ఆధార్ కార్డు కలిగిఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10గం''ల నుంచి సాయంత్రం 5గం''ల వరకు అందుబాటులో ఉండి వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్, కమిషనర్ ఈవి రమణబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, కమిటీ సభ్యులు మేకల కోటిరెడ్డి, ఎంపీపీ బూడిద శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్త మాసు పాండు రంగారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు ఆత్మకూరు నారాయణ, గోళ్ళ జనార్ధనరావు, కౌన్సిలర్ పోలా శ్రీను, డాల్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్తెనపల్లి బ్రాంచి, స్టేషన్ రోడ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా ఫోన్:08641-233800

బంగారు నగల వేలము ప్రకటన

[illegible]

ఋణగ్రహీత పేరు	ఖాతా నెంబరు	స్థూల బరువు	రిజర్వు ధర
షేక్ గౌసియా బేగం	567677610008712	14.60 గ్రాములు	రూ.65,000/-
రౌతు నరసింహారావు	567677610007210	6.70 గ్రాములు	రూ.23,800/-
రౌతు నరసింహారావు	567677610007211	37.00 గ్రాములు	రూ.1,72,000/-
రౌతు నరసింహారావు	567677610007212	12.90 గ్రాములు	రూ.48,500/-
రౌతు నరసింహారావు	567677610007233	42.20 గ్రాములు	రూ.1,71,000/-
రౌతు నరసింహారావు	567677610007234	23.80 గ్రాములు	రూ.1.02,000/-

[illegible]

తేది : 15-07-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

(సత్తెనపల్లి, పెదకూరపాడు) 99516 02950

Office mail : sakshigntadvt@gmail.com